# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 17.9.2014.

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అవసరాలు, ప్రాధాన్యాలకు అనుగుణంగా తాము విధానాలు, పథకాలు, ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. వీటికి అనుగుణంగానే కేంద్రం నుండి నిధులను కోరాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన 14వ ఆర్థిక సంఘం సభ్యులు రాష్ట్ర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో వారితో జరిగే సమావేశంలో ఎలాంటి ప్రతిపాదనలు అందించాలనే విషయంపై అధికారులతో ముఖ్యమంత్రి బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖ ఆధ్వర్యంలో ఏఏ పథకాలు ప్రవేశపెడుతున్నాం, వాటికి ఎలాంటి విధానాలు రూపొందిసస్తున్నాం అనే విషయాలను ఆర్థిక సంఘానికి స్పష్టంగా చెప్పాలని ముఖ్యమంత్రి కోరారు. మన ఊరు మన ప్రణాళిక, సమగ్ర కుటుంబ సర్వే, చెరువుల పునరుద్ధరణ, హైదరాబాద్ సేఫ్ అండ్ స్మార్ట్ సిటి, గిరిజన సంక్షేమం, డ్రింకింగ్ వాటర్ గ్రిడ్, తెలంగాణకు హరిత హారం లాంటి వినూత్న కార్యక్రమాలు తెలంగాణలో అమలవుతున్న విషయాన్ని కేంద్రానికి చెప్పాలని, సహకారం కోరాలని ముఖ్యమంత్రి చెప్పారు. మన ఊరు మన ప్రణాళిక ద్వారా గ్రామంలో ప్రతి వ్యక్తి ఎలాంటి అవసరాలను కోరుకుంటున్నాడో, గ్రామానికి ఏమి కావాలి అనే విషయంలో స్పష్టత వచ్చిందన్నారు. వీటికి అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని, ఆర్థిక సంఘం కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నిధుల కేటాయింపు జరపాలని ప్రభుత్వం తరపున కోరనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వాలు నీరు మీరు లాంటి నిరుపయోగమైన కార్యక్రమాలు అమలు చేశాయని, వీటి వల్ల నిధులు ఖర్చవడం తప్ప ఫలితం రాలేదన్నారు. కాని తెలంగాణ ప్రభుత్వం అటు చెరువులను పునరుద్ధరించడం,

ఇటు హరితహారం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఉపయోగం వుంటుందని చెప్పారు. వాతావరణ సమతుల్యాన్ని కాపాడటానికి, భూగర్భ జలాలను పెంచడానికి చేస్తున్న కార్యక్రమాలను ఆర్థిక సంఘానికి చెప్పాలన్నారు. హైదరాబాద్‌కు కృష్ణా నీటిని తరలించడానికి కూడా ప్రణాళిక సిద్ధంగా వుందని, తెలంగాణకు అత్యవసరమైన పాలమూరు, పాకాల – జూరాల ప్రాజెక్టు కడుతున్నామని కూడా చెప్పాలన్నారు. వీటి వల్ల కలిగే లాభాలు సవివరంగా చెప్పడం వల్ల కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవను, చిత్తశుద్ధిని అర్థం చేసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచినీటి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని, కేంద్ర ప్రభుత్వం కూడా మంచినీటి అవసరాలు తీర్చే విధానాలకు మద్దతుగా వుంటుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే దాదాపు 25 వేల కోట్ల రుపాయల వ్యయంతో అమలు చేస్తున్న తెలంగాణ వాటర్ గ్రిడ్ కార్యక్రమం గురించి ఆర్థిక సంఘానికి చెప్పాలని ముఖ్యమంత్రి అన్నారు. పోలిస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి, సింగపూర్ తరహాలో నైబర్ హుడ్ పోలిసింగ్ విధానాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున విషయాలను కూడా వివరించాలన్నారు. హైదరాబాద్‌లో అత్యున్నత ప్రమాణాలతో చేపట్టబోయో రోడ్ల నిర్మాణం, ఉద్యమ స్పూర్తితో సాగే అడవుల రక్షణ లాంటి వినూత్న కార్యక్రమాలను కూడా వివరించాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, ప్రభుత్వ సలహాదారులు పాపారావు, జిఆర్. రెడ్డి, సిఎంఒ ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు, వివిధ శాఖల కార్యదర్శులు బిపి. ఆచార్య, నాగిరెడ్డి, రాధ, జోషి, రేమాండ్‌పీటర్, డిజిపి అనురాగ్ శర్మ, నగర పోలీస్ కమీషనర్ మహెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం